

# పరిమళించిన పాలమూరు విద్యా కుసుమం

## డా॥ వి. బాలకిష్టారెడ్డి - చైర్మన్, తెలంగాణ ఉన్నత విద్యామండలి

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాగర్‌కర్నూల్ తాలుకాలోని పర్వతాయపల్లి గ్రామంలో సామాన్య రైతు కుటుంబానికి చెందిన వుంద్యాల రాంరెడ్డి-ముత్యాలమ్మలకు కనిష్ట పుత్రుడు వి. బాలకిష్టా రెడ్డి బాల్యం నుంచి ఎన్నో కష్టనష్టాలను అధిగమించి హైస్కూల్ వరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల యందు ప్రాథమిక విద్య పూర్తి చేసి పై చదువులకు హైదరాబాద్‌లోని భవన్స్ కాలేజీనుంచి డిగ్రీ పూర్తి చేసి, ఎల్.ఎల్.బి మహారాష్ట్ర నుండి ఎల్.ఎల్.ఎం ఉస్మానియా యూనివర్సిటీ పూర్తి చేశారు. డిగ్రీ నుంచి ఎల్.ఎల్.ఎం. వరకు పగలు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ వచ్చిన సంపాదనలో ఫీజులు, ఇంటి అద్దెలు చెల్లిస్తూ, పుస్తకాలు సమ కూర్చుకొని సాయంత్రం కళాశాల చదువును అభ్యసించారు. తదుపరి ఎంఫిల్, పీహెచ్‌డీని దేశంలోనే అత్యున్నతమైన సుప్రసిద్ధ విశ్వ విద్యాలయం జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఢిల్లీ నుండి డాక్టరేట్‌ను సాధించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం ఆవిర్భావం తన పీహెచ్‌డీ పట్టా ఒకేసారి అందుకోవడంతో నల్సార నందు అసిస్టెంట్ ప్రొపెసర్‌గా ఉత్తీర్ణులయ్యి అసిస్టెంట్ ప్రొపెసర్‌గా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ ఆనాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ వృత్తిలో నల్సార్‌లో వివిధ బాధ్యతలు కొనసాగారు. నల్సార్ విశ్వ విద్యాలయంలో రేయింబవళ్లు అలుపెరగని న్యాయ పరిశోధకుడిగా న్యాయ శాస్త్రాలను బోధించడంలో 25 సంవత్సరాలు ఏకదాటిగా అవిశ్రాంతగా తన సేవలను అందిస్తూ ఎందరో న్యాయ విద్యార్థులను దేశానికి అందించారు.

ఆచార్య బాలకిష్టారెడ్డి నల్సార్‌లో అత్యాధిక పి.హెచ్.డీ స్కాలర్స్‌కు గైడ్‌గా వ్యవహరించి ఎంతో మంది డాక్టరేట్‌లను తయారు చేశారు. వారిలో ఎంతో మంది హైకోర్ట్ జడ్జిలు, న్యాయవాధులు, అధ్యాపకులు, వివిధ రంగాలలో ఉండడం విశేషం. అదే విధంగా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను రూపొందించి అధునాతన కోర్సుల రూపకల్పన చేసిన ఘనత పాలమూరు విద్యాకుసుమందే.

అవిరామమైన తన కృషి నల్సార్ యొక్క కీర్తిని దేశ, విదేశాలకు తీసుకెళ్లడంతో బాలకిష్టా రెడ్డి కృషి అపారమైనది. గత 25 సంవత్సరాలుగా నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో వివిధ హోదాలలో రిజిస్ట్రార్‌గా, అకాడమిక్, ఎగ్జిక్యూటివ్ కమిటీలలో మెంబర్‌గా ఉంటూ, నల్సార్ చరిత్ర రికార్డులలో సాటి లేని విధంగా దాదాపు 9 సంవత్సరాల పాటు విశేషమైన సేవలను అందించారు. తదుపరి నల్సార్ వైస్ చాన్స్‌లర్‌గా కొంత కాలం పాటు చేసి తనకిచ్చిన అమూల్యమైన అవకాశాన్ని చాలా నిబద్ధతతో నిర్వర్తించి నల్సార్ కృషికి పాటు పడ్డారు. విద్యారంగంలో తనదైన విశిష్ట సేవలను అందించినందుకు గాను 2017వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ ప్రొఫెసర్‌గా ఎంపిక చేసి అవార్డును అందించి ంది. తొమ్మిది సంవత్సరాల పాటు రిజిస్ట్రార్‌గా ఎన్నో వినూత్నమైన మరియు సమాజ శ్రేయస్సుకు ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహించి ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో, అటు కేంద్ర ప్రభుత్వంచే ప్రశంసలను అందుకున్నారు. 25 సంవత్సరాల పాటు నల్సార్‌లో ఏకైక స్టూడెంట్ ఫ్రెండ్లీ అకాడమిషియన్‌గా పేరుగాంచి విద్యార్థులకు పూజ్యనియమైన గురువుగా అభిమానాలను చూరగొన్నారు. తన నడవడిక ద్వారా ఎంతో మంది విద్యార్థులలో వినయ, విధేయతలను పెంపొందించారు. గత 25 సంవత్సరాల అపారమైన మేధో సంపత్తితో ఎంతో

> ***బాలకిష్టారెడ్డి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన చొరవతో తెలంగాణ ప్రభుత్వం నుండి మొదట 10 కోట్లు నిధులు ప్రతి ఏడాది 5 కోట్ల రూపాయల చొప్పున పెంచి ప్రస్తుతం 25 కోట్ల వార్షిక గ్రాంటును నల్సార్‌కు అందించడం కేవలం బాలకిష్టారెడ్డి దీక్ష దక్షత వల్లనే సాధ్యమైంది. బాలకిష్టారెడ్డి రిజిస్ట్రార్‌గా కొనసాగిన సమయంలో నల్సార్‌లో ఎన్నో కొంగొత్త మౌళిక సదుపాయాలతో, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేశారు.***

బాధ్యతతో, విదేయతతో సుదీర్ఘమైన సేవలను అందించారు. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయంలోని ఎంతో మంది విద్యార్థులను దేశ, విదేశ, న్యాయవర్తక, వాణిజ్య రంగాలలోని కేసులను, సవాళ్లను దీటుగా ఎదుర్కొనే విధంగా న్యాయ నిపుణులను అంతర్జాతీయ స్థాయిలో అందించిన ఘనత పాలమూరు విద్యా గురువు అని అనడంలో ఎలాంటి సంశయం లేదు. ఆచార్య బాలకిష్టారెడ్డి అధ్యాపక వృత్తినే సర్వస్వంగా భావించి కృషి చేసిన అపార దార్శనికుడు, దేశీయ, అంతర్జాతీయ న్యాయ సవాళ్లను ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను గమనిస్తూ భేరీజు వేస్తూ భవిష్యత్తులో ఉత్పన మయ్యే న్యాయ సవాళ్లకు దీటుగా నల్సార్‌లో ఏ ప్రొఫెసర్ ప్రవేశపెట్టని కోర్సులను ప్రవేశపెట్టి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును ఆర్జించారు. వైమానిక, అంతరిక్ష, నావిక, రక్షణ రంగానికి సంబంధించిన అంతర్జాతీయ న్యాయ సూత్రాలను న్యాయ నిబంధనలు, ఒడిదుడుకులను అర్థం చేసుకుంటూ తనదైన శైలిలో లోతైన న్యాయ పరిశోధనలను గావించి అంతర్జాతీయ స్థాయిలో కోర్సులను రూపొందించిన ఘనత ఆచార్య బాలకిష్టారెడ్డిదే. అంతేగాక బాలకిష్టారెడ్డి రూపొందించిన కోర్సులు అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్య సమితి వారు గుర్తించి వారి డైరక్టరీలో పొందు పరచడం శ్లాఘించదగినది. తన విజ్ఞానం, పరిజ్ఞానం కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ఆచార్య బాలకిష్టారెడ్డి సామాజిక బాధ్యతతో కొత్త కొత్త అంశాలతో రూపకల్పన చేసిన సామాజిక బాధ్యతను ప్రతి విద్యార్థి గ్రహించే విధంగా రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్, అడ్వకేట్, డిఫెన్స్, ఎఫ్‌సీఐ మరియు వివిధ శాఖల వారికి న్యాయ నైపుణ్యాలపై శిక్షణను ఇచ్చారు. అదే విధంగా నూతనంగా ఆవిర్భావించిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి పాత న్యాయ చట్టాలు తెలంగాణ భూ మరియు రెవెన్యూ న్యాయ చట్టాలను, అగ్రికల్చర్ ప్రొడ్యూస్ యాక్ట్, రూల్స్, మున్సిపల్ యాక్ట్స్- 2019 చట్టాలను సమీక్షించి, నూతన చట్టాలను రూపొందించి





**వైమానిక, అంతరిక్ష, నావిక, రక్షణ రంగానికి సంబంధించిన అంతర్జాతీయ న్యాయ సూత్రాలను న్యాయ నిబంధనలు, ఒడిదుడుకులను అర్థం చేసుకుంటూ తనదైన శైలిలో లోతైన న్యాయ పరిశోధనలను గావించి అంతర్జాతీయ స్థాయిలో కోర్సులను రూపొందించిన ఘనత ఆచార్య బాల కిష్టారెడ్డిదే. అంతేగాక బాలకిష్టారెడ్డి రూపొందించిన కోర్సులు అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్య సమితి వారు గుర్తించి వారి డైరక్టరీలో పొందు పరచడం శ్లాఘించ దగినది.**

ప్రభుత్వానికి అందించడం జరిగింది. ఎప్పటికప్పుడు జాతీయ, అంతర్జాతీయ సమకాలిన అంశాలపై సదస్సులు ఏర్పాటు చేసి ఇటు విద్యార్థులు, అటు అధ్యాపకులలో నూతన ఉత్సాహాన్ని న్యాయ రంగంలో కలిగించారు. అంతర్జాతీయ ప్రపంచ శాంతి సదస్సు (ఐడీఐ) సమావేశాలను ఆసియా ఖండంలో రెండవ సారి మరియు భారత దేశంలో రెండవ సారి ఆచార్య బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం వేదిక కావడం వెనక బాలకిష్టారెడ్డి కృషి ఎంతో ఉంది. ఈ సమావేశాలకు దాదాపు 75 దేశాల ప్రతినిధులు అంతర్జాతీయ న్యాయ స్థానం, న్యాయ మూర్తులు హాజరై సమావేశా లను దిగ్విజయం చేశారు. దేశ చరిత్రలోనే ఇలాంటి సమావేశాలు మొట్ట మొదటి సారిగా నిర్వహించడం ఆచార్య బాలకిష్టారెడ్డి కీర్తి పతాకంలో ఒక మైలురాయి. ఆచార్య బాలకిష్టారెడ్డి నల్సార్‌లో అత్యాధిక పి.హెచ్.డీ స్కాలర్స్‌కు గైడ్‌గా వ్యవహరించి ఎంతో మంది డాక్టరేట్‌లను తయారు చేశారు. వారిలో ఎంతో మంది హైకోర్ట్ జడ్జిలు, న్యాయవా ధులు, అద్యాపకులు, వివిధ రంగాలలో ఉండ డం విశేషం. అదే విధంగా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను రూపొందించి అధునాతన కోర్సుల రూపకల్పన చేసిన ఘనత పాలమూరు విద్యాకుసుమందే. విశ్వ విద్యాలయంలో జీతాలు తీసుకోవడం చూసిన మనం, మన ఆచార్య దీనికి భిన్నంగా వివిధ ఆధునాతనమైన కోర్సులను సామాజికా భివృద్ధికి ఉపయోగపడే విధంగా రూపొందించి దాదాపు 15 కోట్ల మూల ధనాన్ని నల్సార్ యూనివర్సిటీకి అందించిన ఘనత డా. వి. బాలకిష్టారెడ్డిదే. అంతేకాక నల్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించక ముందు ప్రతి యేటా తెలంగాణ ప్రభుత్వం రెండు లేక మూడు కోట్ల వార్షిక గ్రాంటును నల్సార్‌కు అందించేది. బాలకిష్టారెడ్డి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన చొరవతో తెలంగాణ ప్రభుత్వం నుండి మొదట 10 కోట్లు నిధులు ప్రతి ఏడాది 5 కోట్ల రూపాయల చొప్పున పెంచి ప్రస్తుతం 25 కోట్ల వార్షిక గ్రాంటును నల్సార్‌కు అందించడం కేవలం బాలకిష్టారెడ్డి దీక్ష దక్షత వల్లనే సాధ్యమైంది. బాలకిష్టారెడ్డి రిజిస్ట్రార్‌గా కొనసాగిన సమయంలో నల్సార్‌లో ఎన్నో కొంగొత్త మౌళిక సదుపాయాలతో, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేశారు. లా డిపార్ట్‌మెంట్‌కు డీన్‌గా పని చేసి తనదైన శైలిలో న్యాయ విభాగంలో పెను మార్పులను తీసుకువచ్చారు. పి.హెచ్.డి కోర్సులకు తన ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో ప్రవేశపరీక్ష నిర్వహించి వినూత్నమైన రంగాలలో శాస్త్ర సాంకేతిక, న్యాయ సంబం ధిత శాస్త్రాలలో అనగా ఎరోస్పేస్, డిఫెన్స్, అర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ రంగాలలో న్యాయ పరిశోధనలను కొనసాగించేందుకు అవకాశాల ను కల్పించిన చొరవ ఆచార్య బాలకిష్టారెడ్డిదే. మహీంద్ర యూనివర్సిటీలో లా చదువుతున్న విద్యార్థులకు ప్రాజెక్ట్‌తో పాటు, న్యాయ పరిశోధనలు, ఇంటర్న్‌షిప్ ఎలా చేయాలో అతి స్వల్ప కాలంలోనే విద్యా ర్థులకు నేర్పించి ఇటు విద్యార్థులు అటు యజమాన్యం అభినందనలు అందుకున్నారు.



# విద్యావ్యవస్థలో పెను మార్పులు అవసరం

## ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వుంద్యాల బాలకిష్టారెడ్డితో ముఖాముఖి

నాణ్యమైన ఉన్నత విద్య ప్రతి ఒక్కరికి అందాలి. విద్యార్థులకు విద్యా విషయాలు మాత్రమే కాదు.. నైపుణ్యాలు కూడా అందాలి. అలాంటి విద్యార్థులను తయారు చేసి ప్రపంచం ముందు నిలబెడుతాం. తెలంగాణను నైపుణ్యాల తెలంగాణగా పోటీలో నిలుపుతాం అంటున్నారు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వింద్యాల బాలకిష్టా రెడ్డి. ప్రస్తుతం ఉన్నత విద్యలో ఉన్న సమస్యలు.. పరిష్కార మార్గాలు.. సవాళ్లు.. అనుకూలతలు.. ప్రతికూలతల గురించి ఆయన జనపక్షంతో పంచుకున్నారు.



***తెలంగాణలో నూతన విద్యావిధానానికి అనుగుణంగా ఎలాంటి మార్పులు తీసుకురాబోతున్నారు?***

తెలంగాణలో కొత్త విద్యావిధానం గురించి ముందుగా ప్రభుత్వంతో చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ ఆలోచన ఏముంది? ఎలాంటి విద్యా విధానాలు పాటించాలనుకుంటున్నారనే విషయమై ప్రభుత్వంతో వివరంగా చర్చించాల్సిన అవసరం ఉంది.

***ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా విద్యా విధానంలో ఎలాంటి మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉంది?***

ఇప్పటికైతే.. గత కొన్ని రోజులుగా గమనిస్తే.. సిలబస్ అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఈ అంశాల మీద అధ్యయనం చేస్తున్నాం. ఎలాంటి సిలబస్ అప్డేట్స్ ఉండాలి? సిలబస్ లో ఏమేం పెట్టాలి? సమస్యలు ఏమున్నాయి? వాటికి పరిష్కారం ఏంటి ? అనేది ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నాం. ఇప్పటి వరకు పనిచేసిన అనుభవజ్ఞులతో కలిసి మాట్లాడుతున్నాం. వీటిపై ఒక స్పష్టత వచ్చిన తర్వాత విద్యా విధానంలో ఏం మార్పులు తెస్తామో ప్రకటించగలుగుతాం. అప్పటి వరకు ఎదురు చూడక తప్పదు.

***ఏయే అంశాల పట్ల మీరు ఫోకస్ చేస్తున్నారు.?***

సిలబస్ గానీ.. ట్రైనింగ్ గానీ.. పూర్తిగా ప్రపంచీకరణ నేపథ్యంలో.. గ్లోబల్ అనే కోణంలో ఆలోచిస్తున్నాం. ప్రపంచ స్థాయిలో ఎక్కడికి వెళ్లినా నేర్చుకున్న సిలబస్ ఉపయోగపడేలా.. తీసుకున్న ట్రైనింగ్ వారి కెరియర్‌కు ఉపయోగపడే విధంగా రూపొందించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. గ్లోబల్ కాంపిటీషన్ ని తట్టుకునేలా విద్యార్థులను తయారు చేయాలన్నది మా ఉద్దేశ్యం. ఇప్పటికే ఇండియా గ్లోబలైజేషన్ కి కమిట్ అయి ఉంది. కాబట్టి.. విద్యా విధానంలో మనం దాన్ని అమలు చేయాలసిన అవసరం ఉంది. ఎప్పుడు అనేది చెప్పాలంటే.. కొంత సమయం పట్టొచ్చు. రాబోయే ఐదేళ్లు.. పదేళ్లలో ఇది పూర్తి స్థాయిలో అమలు చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాబోయే పదేళ్లలో ఇండియాలో యంగ్ పీపుల్.. హ్యూమన్ రిసోర్స్ చాలా సంపన్నంగా ఉంది. సో.. ప్రపంచ స్థాయిలో మన అవసరం ఉంది. ఆ దిశగా తెలంగాణ ఉన్నత విద్యామండలి రోడ్ మ్యాప్ పెట్టుకొని పని చేస్తుంది.

***రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ మీద ఎక్కువ దృష్టి పెట్టింది కదా..? ఆ దిశగా మీరేం ప్రణాళికలు చేస్తున్నారు?***

మా పరిధిలో ఉన్నత విద్య ఉంది. వేలాది.. లక్షలాది విద్యార్థులకు ఇంజినీరింగ్, మేనేజ్ మెంట్ రంగాల్లో స్కిల్స్ పెంచాల్సిన అవసరం ఉంది. ఇందుకు గానూ.. ప్రపంచస్థాయి పోటీని దృష్టిలో పెట్టుకొని సిలబస్ రూపొందించాలి. ఏదో.. నలుగురితో కూర్చొని చర్చించి.. సిలబస్ రూపొందించడం వేరు.. ఈ పోటీ ప్రపంచంలో.. పోటీని తట్టుకొని నిలబడి. గెలిచేలా సిలబస్ తయారు చేయడం వేరు. ప్రస్తుతం మేము ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. స్కిల్ డెవలప్ మెంట్ అనేది ఖచ్చింగా ఎప్పుడైనా జరగాల్సిన.. అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇండస్ట్రీకి ఏం అవసరం ఉందో దృష్టిలో పెట్టుకోవాలి. ఈరోజుల్లో దేనికి ఎక్కువ సమయం తీసుకోవడం లేదు. ఇండస్ట్రీ పోటీని గమనిస్తూ.. మన హ్యూమన్ రిసోర్స్ ప్రొడక్షన్ పెంచాలి. క్వాలిటీ కూడా పెంచాలి.

***రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సటీలు చాలా వేగంగా పెరుగుతున్నాయి. దీన్ని కంట్రోల్ చేసేలా ఏమైనా చర్యలుంటాయా?***

ప్రస్తుతం తెలంగాణ విద్యా వ్యవస్థ, ప్రైవేట్ వర్సిటీలు, విద్యా విధానం పట్ల కొంత స్టడీ జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీలకు ఉన్న నిబంధనలు.. పరిమితులు.. సౌకర్యాల గురించి అధ్యయనం జరుగుతోంది. చాలా యూనివర్సిటీల్లో రిజర్వేషన్ల వంటి కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని పరిశీలిస్తున్నాం. చట్టాన్ని ఫాలో అవుతూ.. ఒక నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసి ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఆ ప్రణాళికను అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

***ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఏదైనా రోడ్ మ్యాప్ తీసుకొని దాన్ని అమలు చేసే ఆలోచన ఏమైనా ఉందా?***

ఒక విద్యార్థి గ్రాడ్యుయేషన్ కి మూడు నుంచి నాలుగేళ్లు కేటాయిస్తున్నారు. ఎడ్యుకేషన్ మీద, ఉద్యోగ కల్పన మీద దృష్టి పెట్టినట్టే.. పెట్టుబడి మీద కూడా దృష్టి పెట్టి ఆ దిశగా ప్లాన్ చేయాల్సిన అవసరం ఉందనేది నా అభిప్రాయం. వెయ్యి కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందనుకుంటే.. ఇంటర్న్ షిప్ మీద ఫోకస్ చేయాలి. అప్పుడు.. ఉద్యోగ కల్పన పెరుగుతుంది. ప్లేస్ మెంట్స్ ఎక్కువ జరుగుతాయి. మనం ఎవరి దగ్గకు వెళ్లాల్సిన అవసరం లేదు. సంస్థలే పిలిచి మరీ ఇంటర్న్ షిప్ ఇస్తాయి. అందుకే.. ఇంటర్న్ షిప్స్ పెంచాలని ప్రతిపాదించాం. కేంద్ర ప్రభుత్వం ఇంటర్న్ షిప్ ని బాగా ప్రోత్సహిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. ఉన్నత విద్యామండలి తరపున.. ఇంటర్న్ షిప్ దిశగా ఫోకస్ చేయాలని సూచిస్తున్నాం.

***ప్రైవేట్ కాలేజీలు ఇంటజీరింగ్ సీట్లను***

ఇష్టారీతిన పెంచుకుంటున్నాయి. వర్సిటీ కాలేజీల్లో సీట్లు పెంచితే పేద విద్యార్థులకు ఉపయోగపడుతుంది కదా? దీన్ని ఎలా నిరోధిస్తారు?**

ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీల విషయానికి వస్తే.. చాలా వరకు మౌళిక వసతులు లేవు. మౌలిక వసతులు కల్పించకుండా సీట్లు పెంచితే ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యార్థులకు నమ్మకం పోతుంది. అందుకే.. ముందుగా మౌళిక వసతులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది.. కోస్గిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీని.. ఇంజినీరింగ్ కాలేజీగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. తాజాగా.. పాలమూరు వర్సిటీలో కూడా ఇంజినీరింగ్ కాలేజీని శాంక్షన్ చేసింది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను సైతం.. ఇంజినీరింగ్ కాలేజీలుగా మార్చేందుకు ప్రతిపాదనలు పెట్టింది. ఈ విషయమై.. సీఎం రేవంత్ రెడ్డి వర్సిటీల వారిగా నివేదికలు అందించాలని కోరారు. అవి ఉన్నత విద్యామండలికి అందగానే.. సీఎంతో చర్చించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. తెలంగాణ విద్యారంగంపై మా తరపున ఒక రోడ్ మ్యాప్ రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పిస్తాం.

**యూనివర్సిటీల్లో చాలా వరకు ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నియామకాల విషయంలో చాలా కాలయాపన జరుగుతోంది. ఇలా అయితే.. విద్యా వ్యవస్థ ఎప్పుడు బాగుపడుతుంది?**

వర్సిటీల్లో ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నది నిజమే. ఏటేటా ఖాళీలు పెరుగుతున్నాయి కూడా. ఈ మధ్యే ప్రభుత్వం వర్సిటీలకు వైస్ ఛాన్స్‌లర్స్‌ని నియమించింది. ఈ దిశగా ఆలోచిస్తే.. త్వరలోనే ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం ఉంది. ప్రస్తుతానికైతే పాఠాలు చెప్పేందుకు ప్రొఫెసర్ల స్థానంలో కాంట్రాక్ట్ బేస్ లో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. కాకపోతే వారికి పీహెచ్డీ గైడ్ షిప్ లేదు. అర్హత ఉన్న వారికి గైడ్ షిప్ ఇచ్చి.. నియామకాలు అయ్యే వరకు విద్యార్థులకు బోధన విషయంలో ఇబ్బందులు లేకుండా ఉండేలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై యూజీసీతో సంప్రదించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మంజూరైన పోస్టులను.. ప్రస్తుత అవసరాల రీత్యా పోస్టుల సంఖ్య పెంచేలా ప్రభుత్వంతో చర్చిస్తాం... సానుకూల ఫలితం వస్తుందన్న నమ్మకం ఉంది.

**ఇంజినీరింగ్ లాంటి ఉన్నత కోర్సులు చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలు సరిగ్గా లేవని విమర్శలొస్తున్నాయి. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు మీరెలాంటి ప్రణాళిక అమలు చేయబోతున్నారు?**

కోర్సులకు తగ్గట్టు నైపుణ్యాలు ఉండాలన్నది కచ్చితంగా అవసరం. అయితే.. మన దగ్గర ఆ స్థాయిలో నైపుణ్యాలు లేవు అనేది కూడా అంతే నిజం. దీనికి కారణం.. ఎక్కువ కాలం పాటు ఒకే సిలబస్ ను పాటించడం, అధ్యాపకుల నియామకం సరిగ్గా లేకపోవడం, సీట్ల సంఖ్యపై నియంత్రణ లేకపోవడం వంటి చాలా సమస్యలున్నాయి. ఇందుకు కావాల్సిన అవసరాలు.. పరిష్కార మార్గాల కోసం యూజీసీ సలహాలతో వర్క్ షాప్ నిర్వహిస్తాం. ఫిక్కీ, హైసీయి, సీఐఐ వంటి సంస్థలను భాగస్వామ్యం చేసుకొని సలహాలు స్వీకరిస్తాం. స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో నాణ్యమైన విద్య.. మంచి నైపుణ్యాలు అందించేందుకు ప్రయత్నిస్తాం. ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్, ఎంట్రప్రెన్యూర్ షిప్ పెంచేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. ఇప్పటికే మేం మద్రాస్ రీసెర్చ్ పార్క్ ని సందర్శించడం జరిగింది. అలాంటి ఒక రీసెర్చ్ పార్క్ ని తెలంగాణలో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం.. మద్రాస్ రీసెర్చ్ పార్క్ సహకారం తీసుకుంటాం. యూజీసీ, సీఎస్ఐఆర్, డీఎస్టీ, డీబీటీ, డీఆర్డీవో తదితర సంస్థల నుంచి పరిశోధన ప్రాజెక్టులు, నిధులు తెచ్చే దిశగా ఉన్నత విద్యామండలి నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది.

**తెలంగాణలోని ఉన్నత విద్యాసంస్థలు ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగులు, న్యాక్ గ్రేడ్లు సాధించడంలో వెనుకబడ్డాయి. దక్షిణాది రాష్ట్రాల్లో మనం చిట్ట చివరన ఉన్నాం. దీన్ని అధిగమించడానికి మీ ప్రణాళిక ఏంటి?**

రాష్ట్రంలో మొత్తం 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుంటే.. అందులో 80 మాత్రమే న్యాక్ గుర్తింపు సాధించాయి. ఇంజినీరింగ్ కాలేజీలు కూడా చాలా వరకు న్యాక్ సర్టిఫైడ్ అయ్యాయి. 1200 ప్రైవేట్ డిగ్రీకాలేజీలు ఉండగా.. అందులో చాలా తక్కువ వాటికి మాత్రమే న్యాక్ గుర్తింపు వచ్చింది. అయితే.. ఈ విషయంలో మార్పు తెచ్చేందుకు ఉన్నత విద్యామండలి తరపున చాలా ప్రయత్నిస్తున్నాం. న్యాక్ గుర్తింపు సాధించిన ప్రైవేట్ కాలేజీకి రూ.లక్ష రూపాయల ప్రోత్సాహకం ఇస్తామని ప్రకటించినా ఎవరూ స్పందించలేదు. ఇందుకు గల కారణాలను, సమస్య తీవ్రతను నిపుణులతో చర్చించి గుర్తిస్తాం. కళాశాల యాజమాన్యాలతో మాట్లాడటం, ట్రెనింగ్ సెషన్స్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల వల్ల మార్పు వస్తుందని భావిస్తున్నాం. ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగుల్లో తెలంగాణ ముందుండేలా ప్రయత్నిస్తాం.

**ఫీజుల విషయంలో వర్సిటీలపై తీవ్ర విమర్శ ఉంది. నిధుల సమీకరణ సమస్యగా మారడం వల్లే విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నారా?**

యూనివర్సిటీలకు నిధుల సమస్య ఉన్న మాట వాస్తవమే. అయితే ప్రతి సమస్యకు నిధుల విడుదల కారణంగా చూపలేం. విద్యా వ్యవస్థ ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడటం సరికాదని నా అభిప్రాయం. ఎందుకంటే.. నిధులతో ముడిపెట్టలేని ఎన్నో సమస్యలను వైస్ ఛాన్స్‌లర్స్ పరిష్కరించవచ్చు. నిధులతో సంబంధం ఉన్న సమస్యలను మాత్రమే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం. కార్పోరేట్ సంస్థలు, పరిశ్రమలు, పూర్వ విద్యార్థుల నుంచి సీఎస్ఆర్ నిధుల కింద కొంత మేరకు నిధులు పొందేందుకు ప్రయత్నిస్తాం. ఇలా చేస్తే.. ఫీజుల భారం కొంత తప్పే అవకాశం ఉంది. అలా అని.. విద్యార్థులపై విద్యామండలి అధిక ఫీజుల భారం మోపడం లేదు. నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేసేందుకు అనుమతిచ్చాం.

## ఆదర్శనీయం బాలకిష్టారెడ్డి ప్రస్థానం

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం పర్వతాయపల్లి గ్రామంలో బాలకిష్టారెడ్డి జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం, ఢిల్లీ జే.ఎన్.యూలో పీహెచ్డీ పట్టా పొందారు. విద్యాబుద్ధులు నేర్పుతూ.. విద్యార్థుల జీవితాలను మారుస్తూ.. 2017లో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. 2020-2021 సంవత్సరానికి గానూ.. నల్సార్ ఎక్స్‌లెన్స్ ఇన్ రీసెర్చ్ అవార్డు అందుకున్నారు. దేశ, విదేశాల్లోని ఎన్నో వర్సిటీలకు ఆయన విజిటింగ్ ప్రొఫెసర్‌గా పాఠాలు బోధించారు. అంతరిక్ష చట్టాలపై ఇస్రో నియమించిన కమిటీలో సభ్యుడిగా సేవలందించి.. దేశానికి గర్వకారణమయ్యారు. తెలంగాణ మార్కెట్ యాక్ట్ -2016, తెలంగాణ మున్సిపాలిటీల ముసాయిదా బిల్ 2019, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ బిల్ 2016, ఏపీ భూసేకరణ బిల్లు 2016, తెలంగాణ భూ సేకరణ బిల్లు 2017 వంటి పలు ప్రముఖ బిల్లుల రూపకల్పనలో పాలు పంచుకున్నారు. చట్టాలు.. విధానాలపై పలు పుస్తకాలు రచించారు. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఎయిర్ అండ్ స్పేస్ లా, ఇండియన్ జర్నల్ ఆఫ్ డిఫెన్స్ అండ్ మ్యారిటైమ్ లాస్ వంటి పలు అంతర్జాతీయ పత్రికలకు ఆయన చీఫ్ ఎడిటర్ గా సేవలందించారు.